కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 12 జూన్ 2025
సంపుటి: 15, సంచిక: 67, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ప్రజల సొమ్ముతో ఆస్తులు పెంచుకున్న

# గులాబీ నేతలు

కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు: పొంగులేటి



2లో..



2లో..

ఇకనుండి సర్కార్ బడుల్లోనూ

# నర్సరీ, ఎల్‌కేజీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

---

కేబినెట్ నిర్ణయం మేరకే

# కాళేశ్వరం

నిర్మాణ వ్యవహారాల్లో ఇంజనీర్లదే తుది నిర్ణయం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్



**హైదరాబాద్ జూన్ 11(నిఘా న్యూస్)**

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్ రావు ఉన్నారు. విచారణ ..మిగతా 2లో

---

నేటికీ కిషన్ రెడ్డిది...

# బీఆర్ఎస్ బాటనే!

## అసమానతలు ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుంది




ఒక్క ప్రాజెక్టు కోసమైనా ప్రధానిని అడగని కేంద్రమంత్రి

తెలంగాణ అభివృద్ధికి అడ్డం పాడుదు ఆయనే

తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో చర్చలకు సిద్ధం

తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే

కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ జూన్ 11(నిఘా న్యూస్)**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది ..మిగతా 2లో

---

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో... విదేశీ మద్యం.. గంజాయి లభ్యం



2

రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

గాయని మంగ్లీపై కేసు నమోదు

---

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్ మిస్టేక్



2

కాళేశ్వరంపై గొప్పలు చెప్పిననేడు తప్పించుకుంటున్నారు

చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

---

చంద్రబాబుకు

# జగన్ వార్నింగ్

రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ప్రత్యక్ష పోరాటం

ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించిన జగన్

కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ఆగ్రహం



**ఒంగోలు జూన్ 11(నిఘా న్యూస్)**

రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదని వైఎస్ జగన్ ..మిగతా 2లో

---

విచారణల పేరుతో...

# కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు

ఫోన్ ట్యాపింగ్ ఈ ఫార్ములా, కాళేశ్వరం అన్నీ డ్రామాలు

కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్ జూన్11(నిఘా న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంత్కెనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం ..మిగతా 2లో

---

ప్రధానిని కలవాలంటే

# కోవిడ్ టెస్ట్ తప్పనిసరి



దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,121

కొవిడ్ మృతుల సంఖ్య 74కు చేరింది

2

---



స్వర్ణాంధ్ర పేరుతో.. నేడు రాష్ట్రస్థాయి

## బహిరంగ సభ

ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

2

---



ముగ్గురు కొత్త మంత్రులకు

## శాఖల కేటాయింపు

వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

అడ్లూరికి సంక్షేమం...

శ్రీహరికి క్రీడలు, యువజనం

2

# నేటికీ కిషన్ రెడ్డిది బీఆర్ఎస్ బాటనే!

మొదటి పేజీ తరువాయి...

కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ అధినేతల నిర్ణయాలను కిషన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని, తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## విచారణల పేరుతో... కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే, హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

న్యూఢిల్లీ జూన్ 11(నిఘా న్యూస్)

దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు కనుగొనబడిరది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది.

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్)

తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్థక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## కేబినెట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీ ఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతిక పరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట ద్యైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడిరచారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని బ్యారేజీలు నీటిని ఎత్తి పోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని, వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్, ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో... విదేశీ మద్యం.. గంజాయి లభ్యం

హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్)

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎస్‌ఓటి పోలీసులు, చేవెళ్ల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు పలవురు మద్యం సేవించినట్లు- గుర్తించారు. మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో ఆమె కుటుంబ సభ్యులు, సన్నిహితులు 22 మంది పాల్గొన్నట్లు- పోలీసులు చెబుతున్నారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు- తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు- 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో పార్టీపై దాడి చేసిన పోలీసులు పార్టీకి హాజరైన వారిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ పార్టీకి బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి వైద్య కూడా హాజరయ్యారు. దీంతో ఆమె పేరు కూడా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## ఇకనుండి సర్కార్ బడుల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ జూన్11(నిఘా న్యూస్)

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్ మిస్టేక్

హైదరాబాద్ జూన్ 11(నిఘా న్యూస్)

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని ఇప్పుడు తప్పించు కుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని ఇప్పుడు కేసీఆర్ తప్పించు కుంటున్నారు. గవర్నర్ కేసీఆర్ ని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్ కేసీఆర్ అంటే కేబినెట్ అనే విధంగా ఆయన పాలన కొనసాగిందని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబుకు జగన్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి...

మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్,, పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలు ఇచ్చాం. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక, మరో 20 వేలు ఇస్తామని చెప్పారు. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టుబడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం. ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నాం. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడిరచారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4 లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్ట పోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలి కొదిలేశారు.

## స్వర్ణాంధ్ర పేరుతో.. నేడు రాష్ట్రస్థాయి బహిరంగ సభ

అమరావతి జూన్ 11(నిఘా న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాట్కె నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా, సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు చేస్తున్న అధికారులు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## ప్రజల సొమ్ముతో ఆస్తులు పెంచుకున్న గులాబీ నేతలు

ములుగు జూన్ 11(నిఘా న్యూస్)

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకు పోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసల్కెన దోషులు ఎవరో త్వరలోనే తెలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# అన్ని వర్గాలకు సముచిత స్థానం కాంగ్రెస్ లోనే సాధ్యం

### భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, జూన్ 11 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అంతర్గత ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం జరుగుతుందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఈ దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విధానాన్ని అనురించడం వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక బలహీనవర్గాలకు మంత్రి పదవి లభించిందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ 23 వ వార్డు ఇంద్రానగర్ లో ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ అనే సమావేశంలో అన్నారు. ఇటీవల ఎస్సీ మాల, మాదిగ, బీసీ సామాజిక వర్గానికి మంత్రిగా అవకాశం కల్పించి ఒక్క ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు డిప్యూటీ స్పీకర్ పదవి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గంలో 68 శాతం పైగా సామాజిక వర్గాలకు ఇచ్చినా సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తు రాహుల్ గాంధీ హయాంలో ప్రభుత్వ పార్టీ నిర్ణయాల్లో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల వారికి ప్రాతినిధ్యం ఇచ్చి బలోపేతం చేశారు. పార్టీలో ఎంత నష్టం వచ్చినా కష్టం వచ్చిన రాహుల్ గాంధీ, ఇందిరా గాంధీ నిర్ణయాలను తూచా తప్పకుండా తీసుకునే నిర్ణయానికీ స్వాగతం పలికి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకొని ఆదరించింద న్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గానికి ఏనాడూ కూడా సముచిత స్థానం కల్పించలేదని గతంలో డాక్టర్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో కాంగ్రెస్ పార్టీ లోనే అన్ని వర్గాలకు సమూచిత న్యాయం జరిగిందని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం చేసి చూపించారని తెలిపారు. అలాగే 10 ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో మాల, మాదిగలకు సమన్యాయం జరగలేదని, ప్రతిపక్షంలో ఉండగా తననున ఎన్నో అవమానాలకు గురి చేస్తూ హేళన చేశారని చెప్పారు. 2018 ఎన్ని కల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గెలిచినా అహంకారం అడ్డుపెట్టుకొని ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నిరుద్యోగులకు 59 వేల ఉద్యోగాలు కల్పించింది కాంగ్రెస్ పార్టేనన్నారు. ఈ స్థానంలో నిలబెట్టిన ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ రేణుక కాంగ్రెస్ నాయకులు మైలారం వెంకటేష్, దాసరి మధు, బర్రె ప్రభాకర్, బొల్లెపల్లి అశోక్, గొంగటి పరమేశ్వరి, గొంగటి సాయి, భూషపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం హాజరవుతున్న కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్‌కే భవన్ వద్దకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నంగునూరు మహేష్, మచ్చ కొండల గౌడ్ చేరుకున్నారు. కేసీఆర్‌కు మద్దతునిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

– ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):

## శ్రీకాళహస్తిలో తెలుగు మహిళల నిరసన




**శ్రీకాళహస్తి, జూన్ 11 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు మహిళలు పట్టణంలో నాలుగు మాడ వీధిలో ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశంమహిళలు మాట్లాడుతూ మీడియాలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు యాంకర్‌ని కొమ్మినేని శ్రీనివాసులుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం మహిళలు నిరసన తెలిపామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు రేణుక సుమతి మల్లీశ్వరి తెలుగుదేశం మహిళలు పాల్గొన్నారు.

## భూ వివాదాలు లేని రాష్ట్రంగా మారనున్న తెలంగాణ

### పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**ఘట్‌కేసర్, జూన్ 11 (నిఘా న్యూస్):** భూ వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రం కాబోతుందని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ డ్వాక్రా గ్రూపు భవనంలో ఏర్పాటుచేసిన భూ భారతి రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ పరిపాలనలోని ధోరణి స్థానంలో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని ఆయన తెలిపారు. రైతులకు భూ వివాదాలు లేకుండా సరిదిద్దుకునే అవకాశం ఈ చట్టం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో రైతులకు భూ సమస్యలు లేకుండా చేశారని ఆయన వివరించారు. ఇప్పుడు రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఆయన వివరించారు. రైతులు ఈ సమస్యలపై సంవత్సరాలకు కొద్దిగా తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయిన రైతులు ఎందరో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. వారు ఇప్పుడు వారి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. గ్రామంలో దాదాపు పది దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్వాల దర్శన్ గౌడ్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, యంజాల శంకర్ గౌడ్, యంజాల భాస్కర్ గౌడ్, అల్వాల లక్ష్మణ్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, ఆర్ఐ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్లోని బగ్గీఖానాలో అంగన్వాడీ పిల్లలకు వారంలో ఒకసారి గుడ్డు అన్నం ఇవ్వాలనే ఆలోచనతో చేపట్టిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.రామన్ గౌడ్ అంగన్వాడీ టీచర్ మంజుల, సిస్టర్ కృష్ణవేణి, ఆశా, ప్రవీణ్, అరుణ, బస్తీ వాసులు పూర్ణచందర్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

– హిమాయత్‌నగర్, జూన్ 11(నిఘా న్యూస్):

## మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జెట్ట జ్ఞానేశ్వర్ మృతి



**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్ట జ్ఞానేశ్వర్ మృతి పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువ లేనిదన్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

## దళితుల భూమి కబ్జాపై డిఆర్ఓకు ఫిర్యాదు



**హన్మకొండ, జూలై 11 (నిఘా న్యూస్):** ఆత్మకూరు మండలంలోని హౌజబుజర్గ్ గ్రామానికి చెందిన దళితుల భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని, దళితులకు న్యాయం చేయాలని ప్రముఖ న్యాయవాది అసైన్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హనుమకొండలో బాధిత దళితులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1999 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద గ్రామంలోని నిరుపేద దళితులకు 140 సర్వే నెంబర్‌లోని 18ఎకరాలను పంపిణీ చేశారని ఇందులో కొంత భూమి నేషనల్ హైవే రోడ్డుకు దగ్గరగా ఉండడం వలన ఈ భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు దళితులను బెదిరిస్తూ, కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే స్పందించిన డిఆర్ఓ వైవి. గణేష్ ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపకుడు పెండెల బిక్షపతి, బాధిత రైతులు మంగళపల్లి నవీన్, రవి, మహేందర్, మొగిలి సారయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం నుండి కాసారం వరకు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, జూన్ 11 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో బిపి అగ్రహారం నుంచి కాసారం రోడ్డు వరకు గత ఎన్నికల టైంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకొని రోడ్డు పనులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శ్రీకాళహస్తి పట్టణం నుంచి కాసారం వరకు రెండు నెలల్లో పూర్తి చేసామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని వైసీపీ మీద ఎమ్మెల్యే మండిపడ్డారు. కార్యక్రమంలో మునిరాజు నాయుడు గాలి మురళి నాయుడు మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ వినయ్ ఖాదర్, చెంచయ్య నాయుడు మండల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా బంగారు మైసమ్మ 18వ వార్షికోత్సవం



**రామంతపూర్, జూన్ 11 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కార్పొరేటర్‌ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలి: పీడియస్ యు



**ఆలేరు, జూన్ 11(నిఘా న్యూస్):** విద్యార్థులకు పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజ్జాడి కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను విద్యార్థులకు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు వారి కళాశాలకు పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్సు చార్జీలను పెంచి విద్యార్థుల పైన భారం వెయ్యడం అంటే విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే విద్యకి దూరం చేయడమే అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు బహుమతి అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలోని విద్యార్థులు కనబడడం లేదా అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఈరోజు వరకు ఒక జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా కేసీఆర్ అడుగుజాడల్లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఈరోజుకి కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరు అంటేనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని వారు తెలిపారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను తగ్గించి విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం, పి వై ఎల్,డిమాండ్ చేస్తున్నామని అన్నారు

## పెంచిన బస్ పాస్ ధరలను ఉపసంహ రించుకోవాలి

### తెలంగాణ జాగృతి షాద్ నగర్ మాజీ కన్వీనర్ ముస్తఫా



**షాద్‌నగర్, జూన్ 11 (నిఘా న్యూస్):** షాద్ నగర్ బస్ డిపో నుండి అనేక రూట్లల్లో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. విద్యార్థులకు సరైన రవాణా వ్యవస్థ అందించకపోతే. విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని. ఇప్పటికైనా తమ తీరును మార్చుకోవాలని తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా డిమాండ్ చేశారు. బస్సులలో ఎక్కువగా ప్రయాణించేది నిరుద్యోగ యువకులు విద్యార్థులు ఒక్కొక్క విద్యార్థిపై నెలకు వచ్చే సరికి దాదాపు 300 రూపాయలు పెను భారం పడుతుందని చెప్పుకొచ్చారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెప్పడం కాదు. విద్యార్థుల బస్పాసులపై మోపిన భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జాగృతి షాద్ నగర్ మాజీ కన్వీనర్ ఎండి ఇఫ్తార్ డిమాండ్ చేశారు.

## ముందస్తు పారిశుద్ధ్య పనులు చేయించిన కార్పొరేటర్ చేతన



**హబ్సిగూడ, జూన్ 11 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్లోని రవీంద్ర నగర్ కాలనీలో వర్షాకాలం ముందస్తు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కాలనీలో పేరుకు పోయిన చెత్త చెదారం, చెట్ల కొమ్మలు, కార్మికులతో కలిసి తీయించారు. వర్షాకాలంలో వర్షపు నీరు సాఫీగా వరద కాలువలోకి వెళ్లే విధంగా చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నామని తెలిపారు. ప్రజలు చెత్తను జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలోనే వెయ్యాలని రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశంలో వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శానిటేషన్ డి.ఈ.చందన, కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, అన్నం రాఘవరెడ్డి ,బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ ,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఉన్నతమైన వైద్య సేవలే లక్ష్యం

### కింగ్ కోఠీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు



**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆసుపత్రికి సందర్శించిన రోగులకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా తనతో పాటు వివిధ వైద్య విభాగాల వైద్య నిపుణులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది విధులు నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆసుపత్రి సూపరింటెండెంట్, శిశు వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ బాబు స్పష్టం చేశారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రజలు ఆరోగ్య కేంద్రానికి సందర్శించి ఉన్నత వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రి 200 పడకలతో కొనసాగుతుందని వివరించారు. అదేవిధంగా 150 పడకలతో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన ప్రసవాలు చేయడం జరుగుతుందన్నారు. ముందస్తుగా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీంతోపాటు మహిళలకు, బాలికలకు, బాలింతలకు, చిన్నారులకు ఉన్నతమైన వైద్య సేవలు అందుతున్నాయని వెల్లడించారు. జనరల్ మెడిసిన్ విభాగం, జనరల్ సర్జరీ, ఎముకల, కంటి, ఈ. ఎన్. టి వైద్య విభాగం, మానసిక వైద్య విభాగం, అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు దంత వైద్య విభాగం, చర్మ వైద్య విభాగం, రేడియోలజీ వైద్య విభాగం, రక్త నిధి, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్య విభాగం, శిశు వైద్య విభాగం, తదితర వైద్య విభాగాలలో రోగులకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనారోగ్య లక్షణాలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు ముందస్తుగా ల్యాబ్ ద్వారా రక్త పరీక్షలతో పాటు అవసరమగు తదితర పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అనంతరం వ్యాధి స్థాయిని బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఓ.పి వైద్య విభాగానికి రోజుకు వెయ్యి మంది ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భర్తీ రోగుల చికిత్స విభాగంలో 200 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలు హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆసుపత్రి వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.జిల్లా పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలకు డిమాండ్

### శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్యకు వినతి పత్రం



**శ్రీకాళహస్తి, జూన్ 11(నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షలాది రూపాయలు ఫీజులను వసూలు చేస్తూన్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు. తక్షణమే ఫీజులను తగ్గించి పేద విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. అదేవిధంగా యూనిఫాంలో పేర్లతో పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. దీన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు శివ తేజ సంతోష్ అభి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పెన్నిధి సీఎం సహాయ నిధి

### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, జూన్ 11(నిఘా న్యూస్):** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని షాద్ నగర్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లోని రాయికల్ గ్రామానికి చెందిన భార్ద రాజేందర్ రెడ్డి కూతురు ఆరోగ్య నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నందుకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజేందర్ రెడ్డికి ఎల్ఓసి నాలుగు లక్షల చెక్కును అందజేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో రాయికల్ మాజీ ఎంపిటిసి మామిడిపల్లి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్ రాయికల్ శ్రీనివాస్ శేఖర్ గౌడ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## దౌలతాబాద్‌లో అమ్మ మాట అంగన్వాడి బాట



**హత్నూర, జూన్ 11 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో అమ్మ మాట అంగన్వాడి బాటపై తల్లిదండ్రులకు గ్రామస్తులకు అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి, యువజన సంఘాల నాయకులు అజీజ్, కిషోర్, పటేల్ శేఖర్ గౌడ్, శివకుమార్, హాజరై మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి స్కూళ్లలో చేర్పించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా పిలుపునిచ్చారు. ప్రతి అంగన్వాడి టీచర్, గృహ సందర్శనలు చేసి వారి పిల్లలను అంగన్వాడి పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులను మోటివేట్ చేయాలని సూచించారు. అంగన్వాడి పాఠశాలలో ఆటపాటల ద్వారా విద్య నేర్పించి వారికి కావలసిన పౌష్టికాహారం పిల్లలకు గర్భిణులకు బాలింతలకు అందచేయడం జరుగుతుందన్నారు. బాల్యం విద్య ఎంతో ప్రాముఖ్యతను చేకూరుస్తుందని అందుకు మీ పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఏ ఎన్ హెచ్ ఎస్ స్వరూప రాణి, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ధనలక్ష్మి, లక్ష్మి, నసీమ, ఫాలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**గొల్లపల్లి, జూన్ 11 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో అరిసిన పెల్లి రాజేశ్వరి మల్లేశం ముగ్గు పోయడం జరిగింది. ఎలక్షన్ కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాది అని ఆరోజు మాట ఇచ్చిన మాట నెరవేర్చుకున్నాము అని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర భూమన్న గౌడ్ ఏయంసి డైరెక్టర్ కొక్కుల జలంధర్ మాజీ సర్పంచ్ గండ రామారావు, నక్క గంగ రాజం మారంపల్లి అర్జున్ గడుగు విజయ్ కొక్కుల రాజు కడ మండ రాజేశం కోడిపెల్లి రాజయ్య డాన్ సూరి, మాదాసు వెంకటేష్ నల్ల మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రజలకు తప్పనున్న వరద తిప్పలు

### కాంగ్రెస్ నేతల చొరవతో ఎస్ ఎన్ డి పి పనులు పునఃప్రారంభం



**మేడిపల్లి, జూన్ 11 (నిఘా న్యూస్):** వర్షాకాలం వచ్చిందంటే వరద నీటితో సహవాసం చేస్తూ బిక్కుబిక్కున గడిపే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరనున్నాయి. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిసేందుకు సుమారు 110 కోట్ల రూపాయల నిధులతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డి పి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పీర్జాదిగూడ ప్రజలకు ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిద్ధమైంది. పీర్జాదిగూడలో ఎస్ ఎన్ డి పి పనులను పునః ప్రారంభించింది. అదేవిధంగా నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలని దృడ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎన్నికైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని, మహిళల కోసం గృహలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తూ, యువకుల కోసం రాజీవ్ యువ వికాసం, నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు, నిరుపేదల సొంతింటి కలలు సహకారం చేసేందుకు ఇందిరమ్మఇండ్ల పథకాలను పారదర్శకంగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద నీటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసి శాశ్వతంగా పరిష్కరిస్తుందని, గత ప్రభుత్వం ప్రజల కష్టాలను విస్మరించి ఎస్ ఎన్ డి పి పనులను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజలకు ఇచ్చిన మాట కోసం..ప్రజల సంక్షేమం కోసం. ఎస్ ఎన్ డి పి పనులు పునః ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఎస్ ఎన్ డి పి పనులు తిరిగి ప్రారంభం అవ్వడానికి కృషి చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు, ఎస్ఎన్‌డిపి ప్రత్యేక అధికారులకు, ఏఈ, డీఈ లకు,ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లకు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు, మహిళా నేతలకు, డివిజన్ ఇన్చార్జిలకు, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లోనూ దామాషా పద్ధతిలోనే టికెట్లు : కెఎల్ఆర్



**తుక్కుగూడ, జూన్ 11(నిఘా న్యూస్):** పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ టిఆర్ఎస్ కార్యాలయంలో తుక్కుగూడ జల్పల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ సిద్ధాంతంతో రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు. అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, రాష్ట్ర నాయకులు దీప భాస్కర్ రెడ్డి, ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి, జూన్ 11(నిఘా న్యూస్):** ఇంటర్ విద్యలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ఇంటర్ బోర్డు అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, డ్రాప్ అవుట్స్ తగ్గించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నమోదును పెంచడానికి కార్యాచరణ చేయాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన పాఠశాల విద్యార్థుల సమాచారాన్ని డిఐఈఒ అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు చేరవేయాలని అన్నారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని సంగారెడ్డి పట్టణంలోని ఎస్సి ఎస్టి బిసి హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూనియర్ కళాశాలల సిబ్బందిద్వారా ప్రవేశాలను వేగవంతం చేయాలనీ పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా, పదకొండవ తరగతి నుండి పన్నెండో తరగతి వరకు చదువు మధ్యలో మానేయడం పెరుగుతోందనీ దాన్ని నిరోధించాలని అన్నారు. ప్రిన్సిపల్స్ డ్రాప్ అవుట్ సర్వే నిర్వహించి కారణాలను సమర్పించవలసిందిగా ఆదేశించారు. మౌలిక సదుపాయాలు అవసరమయ్యే కళాశాలలలో జహీరాబాద్, బుధేరా,కల్హేర్, నారాయణఖేడ్, కోహీర్, జోగిపేట్, హద్నూర్, పుల్కల్, న్యాల్కల్, పటాన్చెరు, సంగారెడ్డి (బాలుర), సదాశివపేటలలో త్వరిత గతిన మౌలిక సదుపాయాలు కల్పించాలని పిలుపునిచ్చారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ నుండి ఎండిఎం పథకం ఖచ్చితంగా నమోదును మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి గోవింద్ రావు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**తూప్రాన్, జూన్ 11 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు ఏర్పాటుచేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన నిరుపేదలకు పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. ఇందులో తూప్రాన్ పట్టణ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బాల కార్మిక నిర్మూలన దినోత్సవం గోడ పత్రిక విడుదల

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు



**శామీర్‌పేట/ కలెక్టరేట్, జూన్ 11 (నిఘా న్యూస్):** బాల కార్మిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు గోడ పత్రిక పోస్టరును రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, అండ్ జిల్లా విద్యా శాఖ విద్యాశాఖ అధికారి విజయకుమారి, జిల్లా సంక్షేమ అధికారి అయినటువంటి శారద బాల రక్షక భవన్ కోఆర్డినేటర్ తిరుమలాదేవి జిల్లా బాలల పరిరక్షణ అధికారి అటువంటి ఇంతియాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రేణుక, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి సిబ్బంది ప్రత్యేక దత్తత ఏజెన్సీ మేనేజర్ అరుణ్ జంజల్, సతీష్ తదితరులు పాల్గొని పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.

## వీవర్స్ కాలనీలో... కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

### హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్, మేయర్ సుధారాణి



**వరంగల్, జూన్ 11 (నిఘా న్యూస్):** దేశాయిపేటలో కాంగ్రెస్ పార్టీ 13వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు శంకర్ రెడ్డి కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి 23 వ డివిజన్ వెలగం సత్యనారాయణ రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు 13వ డివిజన్ దాసరి రాజశేఖర్ నేత సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీవర్స్ కాలనీ ఉప్పు మల్లయ్య తోట సొసైటీ అధ్యక్షులు వెలగం సాంబయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముందస్తు వర్షాకాల శానిటేషన్ డ్రైవ్ ప్రారంభం

**కాచిగూడ, జూన్ 11(నిఘా న్యూస్):** కాచిగూడ డివిజన్‌లో బుధవారం ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. అంబర్ పేట సర్కిల్ డిసి మారుతి దివాకర్, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఈ డ్రైవ్ ను ప్రారంభించారు. చెప్పల్ బజార్‌లోని ఎస్వీఎస్ హాస్పిటల్ దగ్గర దీన్ని ప్రారంభించారు. మూడు రోజులపాటు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. ఈ సందర్భంగా రోడ్ల పైన ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలు, పాత సామాన్లను తొలగించనున్నారు.



# బిఆర్ఎస్ పాలనలో గ్రామంలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్

**డోర్నకల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రజా పాలన గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు లబ్ధిదారులతో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది బూర్గుపాడు గ్రామంలో 12 మంది లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయటం జరిగింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో గ్రామానికి ఒక్క ఇల్లు కూడా రాలేదని ఎలాంటి గ్రామ అభివృద్ధి చేయలేదని మండలంలోని ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి ఉన్నదని గ్రామంలో ఇండ్ల భూమి పూజ చేశారు. మండలంలో ప్రతి గ్రామానికి సిసి రోడ్లు మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. గ్రామంలో భూమి పూజ కార్యక్రమంలో కాస బోయిన విజయ నరసయ్య నీలం విజయ వీరన్న బైరోజి సత్యవతి పచ్చిపాల కవిత లింగయ్య లు నాలుగు ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి హాజరైనారు. జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామ కార్యదర్శి రమాదేవి తాళ్లూరు గంగాధర్ తాళ్లూరి హనుమ కాల రవీందర్ రెడ్డి అంబోతు వెంకన్న నందిగామ గోపిరెడ్డి మాజీ సర్పంచ్ కోలేటి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ దబ్బ శ్రీను, వంకాయలపాటి రామారావు, రెడ్డబోయిన సురేష్ నందిగామ వెంకటరెడ్డి నందిగామ శశి రెడ్డి



శ్రీనివాస్ బత్తుల రాజు చిట్టూరి రామయ్య నందిగామ రామ్ రెడ్డి ర నల్ల సురేష్ చిర్ర శ్రీను చింత రెడ్డి అనంతరెడ్డి, వేల్పుల సందీప్, సోమన బోయిన నరసింహారావు సోమన బోయిన వెంకన్న దబ్బా అజయ్ కుమార్ దబ్బా శ్రీరామ్ కడియాల సీతారామరాజు కందుల సత్యం బాష్పంగి ఉప్పలయ్య వేల్పుల ముత్తయ్య బై రోజి ఉపేందర్ పగిళ్ల మహేష్ వినగల నాగయ్య ఇస్లావత్ వెంకన్న పూజారులు కొండపల్లి వెంకటేశ్వర్లు, సాయి, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విచారణ కమిషన్ ముందు హాజరయ్యే సందర్భంలో ఆయనకు సంఘీభావం తెలపడానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో బయలు దేరడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య కురుమ, కొమ్ము ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

– ఘట్‌కేసర్, జూన్ 11 (నిఘా న్యూస్):

## బనగానపల్లెలో టిడిపి భారీ ర్యాలీ

### పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**కొలిమిగుండ్ల, జూన్ 11 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం నుండి పెట్రోల్ బంక్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం కంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

### తూప్రాన్ డివిజన్ లో 3,441 దరఖాస్తులు

### 62 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు పూర్తి



**తూప్రాన్, జూన్ 11 (నిఘా న్యూస్):** తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రా రెడ్డి మండలంలోని నాగులపల్లి మాసాయిపేట మండలంలో అచ్చంపేట గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన రైతులు, ప్రజలతో మాట్లాడుతూ వారు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అలాగే ఎవ్వరూ భూ సమస్యల పట్ల ఆందోళన చందవద్దని ప్రతి రైతు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సదస్సులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వచ్చే దరఖాస్తులను చూడాలన్నారు, వారి భూ సమస్యలు పరిష్కరించేలా తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. సదస్సులో వచ్చే రైతులు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస వసతులైన త్రాగు నీరు, కుర్చీలు ఉండేట్టు చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు తూప్రాన్ డివిజన్ లో 3441 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులలో సాదాబైనామా 487, పి ఓ టి. 985, పాస్ బుక్ డేటా సవరణలు 1500, ఇనాం 94, సర్వే సమస్యలు 120, ఫిజికల్ పోజిషన్ 65 ఇతర సమస్యలు 190, భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## పాకాలలో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి, జూన్ 11(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల లోని రమణయ్యగారిపల్లి, మొగరాల, ఊటువంక గ్రామాలలో సిసి రోడ్లను స్థానిక నాయకుల సమక్షంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం ప్రారంభించారు. ముందుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి స్థానిక ప్రజలు, నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు. రమణయ్యగారిపల్లి సి.సి రోడ్డు 1.62 కోట్ల రూపాయలతో, మొగరాల గ్రామంలో సి.సి రోడ్డు 1.20 కోట్లతో, ఊటువంక సి.సి రోడ్డు 40లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టి,సీసీ రోడ్లు ప్రారంభించారు. ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా అన్నీ విధాలుగా చర్యలు చేపడతాం అని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం,ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తామని తెలియజేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి పథకాన్ని అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ





**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 11 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం జె ఎన్ఎన్ యుఆర్ ఎం కాలనీలో శాఖ మహాసభను కేతరాజు నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారీ సిపిఐ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలైనా పేదలకు ఉండటానికి ఇల్లు, చేసుకోవటానికి పని ఉచిత వైద్యం కల్పించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బతుకులు మారటంలేదని అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. దేశంలోని సంపదను కొంతమంది గుజరాతి వ్యాపారస్థులకు అప్పజెప్పుతున్నారని బీజేపీ హయాంలో పదుల సంఖ్యలో దేశం మీద ఉగ్ర దాడులు జరిగినట్టు గుర్తు చేశారు. స్వచ్ఛందంగా యుద్ధ విరమణ చేసిన మోడీ ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలకు ఎందుకు సుముకత వ్యక్తం చేస్తలేరని ప్రశ్నించారు. జెఎన్ ఎన్ యుఆర్ ఎమ్ శాఖసభలో ఎన్నికైన నూతన కమిటీ పార్టీ సిద్ధాంత, నియమాలు పాటిస్తూ ఇక్కడ బలమైన నిర్మాణం చేపట్టాలని, ఎన్నికైన కార్యదర్శి రమేష్ నాయక్, కమిల్ల చందన, పానుగంటి సాయిలుతో పాటుగా 16మంది కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, దిగోజు వేణుగోపాల్ చారీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం : వెంకటేశ్వర్లు



### రైల్వేలు, హైవేలు, మౌలిక సదుపాయాల కోసం భారీ కేటాయింపులు

**సంగారెడ్డి, జూన్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి కసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి భాజపా పాలనలోనే సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాపార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రవాణా, వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో భారీగా నిధులు కేటాయించిందన్నారు. తెలంగాణ రైతుల కష్టాలు తెలుసుకొని పసుపు బోర్డు ఏర్పాటు చేసి%శీ%దని అన్నారు. 2023లో తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా పసుపు రైతుల కోసం కేంద్రం పసుపు బోర్డును ఏర్పాటు చేయడం తెలంగాణ రైతుల పట్ల మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటిందని తెలిపారు. ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తెలంగాణకు రైల్వేలకు 80వేల కోట్ల కేటాయించి,ఇప్పటివరకు 42వేల కోట్లతో 346కి.మీ.ట్రాక్ ఆధునీకరణ, నూతన లైన్లు, ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగిందని తెలుపారు. సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల ఆధునీకరణకు 1,000 కోట్లు. అమృత్ భారత్ పథకంలో 39 మోడల్ స్టేషన్లకు 400కోట్లు. తెలంగాణలో 40స్టేషన్లు, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 119 స్టేషన్ల అభివృద్ధిచేయనున్నాదని పేర్కొన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2 రాష్ట్ర అనుమతి లేకుండానే కేంద్రం 1,100 కోట్లతో పనులు ప్రారంభించి, మౌలాలి-సనత్‌నగర్ మార్గాన్ని ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని తెలిపారు. కాజీపేటలో రైలు కోచ్ ఫ్యాక్టరీ 521 కోట్లతో ఆమోదం పొందిందన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 2014 తరువాత రాష్ట్రంలో 2,500 కి.మీ కొత్త నేషనల్ హైవేలు నిర్మాణం 25 లక్షల కోట్లు పెట్టుబడితో అదనపు 2,500 కి.మీ. రహదారుల ప్రణాళికలు రూపొందించటం జరిగిందని తెలిపారు. ఇండోర్-హైదరాబాద్ గ్రీన్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ (770 కి.మీ) సూరత్-కన్యాకుమారి హైవే (1,100 కి.మీ)సూర్యపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే (8,000 కోట్లు) హైదరాబాద్-విశాఖపట్నం హైవే (5,040 కోట్లు) నాగ్‌పూర్-విజయవాడ హైవే (16,000 కోట్లు) ఆసిఫాబాద్-మంచిర్యాల, వరంగల్-ఖమ్మం కారిడార్ (13,300కోట్లు) రీజినల్ రింగ్ రోడ్ (అర్ఆర్ఆర్) హైదరాబాద్ చుట్టూ 350కి.మీ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ నిర్మాణం కానున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు రోటా వైరస్ ద్రావణం

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శ్రీధర్



**సీతాఫల్‌మండి, జూన్ 11 (నిఘా న్యూస్):** 45 రోజులు, 75 రోజులు, 105 రోజులు నిండిన చిన్నారులకు బుధవారం నుండి రోటా వైరస్ రెండు డోస్ ల ద్రావణం చిన్నారుల నోటిలో వేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు. రోటా వైరస్ ద్రావణం ప్రాముఖ్యతను చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ సీతాఫల మండి క్లస్టర్ పరిధిలోని రవీంద్ర నగర్ బాలమణి అంగన్వాడి కేంద్రం, కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు తదితర కేంద్రాలకు పర్యటించి, ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే ప్రక్రియ పద్ధతి ప్రకారం కొనసాగుతుందా లేదా అని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం వలన జ్వరాలు ఏమన్నా వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇమ్యునైజేషన్ కార్డు లో టీకాలు ఇచ్చిన వివరాలు, ఇంకా టీకాలు ఇచ్చే వివరాలు నమోదు చేయడం జరుగుతుంది కావున. ఇమ్యునైజేషన్ కార్డును భద్రంగా ఉంచుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల గడువు తేదీని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సినేషన్‌ను పద్ధతి ప్రకారం సురక్షితంగా వ్యాక్సినేషన్ బాక్స్‌లో భద్రపరుస్తున్నారా లేరా అని పరిశీలించడం జరిగిందన్నారు. వ్యాక్సినేషన్‌తో ప్రతి చర్య జరిగితే విరుగుడు ఔషధం ఇవ్వడానికి అనాఫిలాక్సిస్ కిట్స్ అత్యవసర ఔషధం కావున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### సబ్బండ వర్గాల సంక్షేమమే..

# ప్రజా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



**వరంగల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణితో కలసి 11 వ డివిజన్ రంగంపేటలో ఫాతిమున్నిసా మరియు 29 వ డివిజన రామన్నపేట లో టూంగుటూరి శ్రీదేవికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం, బల పడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు.ఇది ఓటువేసిన ప్రజలకు రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ము చేయం చేయకుండా 3,500 మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని అన్నారు.వచ్చే ఐదు ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వరంగల్ పశ్చిమలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధి పనులను మేం వేగంగా పూర్తి చేస్తున్నామని రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మౌలిక వసతులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తున్నామనీ అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం పోతన నగర్ ప్రాంతంలో వరద నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.75 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రతి మౌలిక సమస్యకు సమాధానంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోంది. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.నాపై చూపిన విశ్వాసాన్ని వ్యర్థం చేయబోనని, ప్రతి ఓటును అభివృద్ధి పనిగా మలచే కృషి చేస్తున్నాం. ప్రజల ఆశయాలు నెరవేర్చేవరకు విశ్రమించంఅని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గోవింద్ శ్వేత 29వ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### భరోసా కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**నందిగామ, జూన్ 11(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఊరి పేదలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. బుధవారం నందిగామ మండలం చర్ల అంతిరెడ్డిగూడ, వీర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్, మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, హౌసింగ్ పిడి సిడి నాయక్, వీర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రాములమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, యూత్ కాంగ్రెస్ వెంకటచారి. మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, కావలి కృష్ణ,అన్వర్, సి మల్లేష్, సీతారాం,ప్రభు, ప్రభాకర్, మంకాల శ్రీశైలం, గుండాల వేణుగోపాల్,ఆవుల శివ, సట్టి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జి నవీన్ గౌడ్, బుగ్గ నర్సింలు, బుగ్గ శ్రవణ్, సాములయ్య,ఈదులపల్లి సర్పంచ్ రాజు, సాలయ్య,గడ్డం జంగయ్య, చీకుర్తి దర్శన్, శేఖర్ రెడ్డి తదితరలున్నారు.

## ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని మాంగళ్య షాపింగ్ మాల్ సీజ్





**ముషీరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆర్టీసీ ఎక్స్ రోడ్‌లో గల మాంగళ్య షాపింగ్ మాల్‌ను బుధవారం జీహెచ్ ఎంసి టౌన్ ప్లానింగ్ సర్కిల్ పదిహేను అధికారులు సిబ్బందితో కలసి స్థానిక పోలీసుల సహకారంతో బహుళ అంతస్తులు నిర్మించిన భవనానికి ఆక్యుపేన్సి సర్టిఫికెట్ లేకుండా మాంగల్య షాపింగ్ మాల్ ను నిర్వహిస్తున్నారన్న నెపంతో సీజ్ చేసిన సంగతి విధితమే. ఐతే షాపింగ్ మాల్ యాజమాన్యం మాత్రం ఉద్దేశ్య పూర్వకంగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలా ప్రవర్తించారని గతంలో చట్ట బద్ధంగా టౌన్ ప్లానింగ్ అధికారుల సలహా మేరకే అన్ని విధాల అనుమతులకు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. అనుమతులు ఇవ్వడానికి జాప్యం చేసింది టౌన్ ప్లానింగ్ సిబ్బందేననీ గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన అధికారులు జాప్యం చేసి తిరిగి ఈ రోజు కొత్త నాటకానికి తెరలేపారని మాంగళ్య షాపింగ్ యాజమాన్యం వాపోయింది.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**ఆలేరు, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని వై ఎస్ ఎన్,గార్డెన్లో ఏర్పాటుచేసిన షాదుముబరక్, కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను కళ్యాణ లక్ష్మిచెక్కులు పంపిణీ కార్యక్రమం నికి తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యగా నిరుపేదలకు పంపిణీ చేసినందుకు బైరాన్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజనగరం కాలనీ వాసులకు, నిరుపేద మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలని చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు కోన్ రోజు, వెంకటేశ్వరరావు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు అందుకున్న మహిళలు, కోన్ రోజు భద్రమ్మ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల పట్టాలను భూములను పట్టాలను అందజేశారని ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు కట్టించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని కోన్ రోజు, భద్రమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో లత, సంపత్, సాంబ కోన్ రోజు కుమారి సత్యవతి సంపత్ శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసి ఉపాధ్యక్షులుగా నవాబ్ ముజాహిద్ ఆలాం ఖాన్



**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకులు నవాబ్ముజాహిద్ ఆలం ఖాన్‌ను నియమితులయ్యారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడం ప్రసాద్ కుమార్, తెలంగాణకు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ముజాహిద్ ఆలం ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను నిర్వర్తిస్తూ తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల సభ్యుడిగా అంకితభావంతో చేవ చేస్తూ పార్టీ కార్యకలాపాలలో నిరంతరం ముందంజలో ఉండే ముజాహిద్ ఆలం ఖాన్‌ను సేవలను పార్టీ గుర్తించడం పట్ల పరువు పలువురు సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంకురార్పణ హెూమం



**వలిగొండ, జూన్ 11(నిఘా న్యూస్):** వలిగొండ మండలం శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వెంకటాపురం గ్రామం అనుసంధాన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం అంకురార్పణ హెూమం, ధ్వజా రోహణం (గరుడ ముద్ద) కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ధర్మకర్తలు అరూర్ వెంకటేష్ జక్కల కేతమ్మ గ్రామ పెద్దలు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్



**వలిగొండ, జూన్ 11(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిష్టర్, హాజరు రిజిష్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాలపై ఇంఛార్జితో చర్చించి, బోజన నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జిలు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్సులు తీసుకోవడం తప్పని సరి

### పట్టణంలో లైసెన్సు లేని వారికి నోటీసులు



**మధిర జూన్ 11(నిఘా న్యూస్):** పట్టణంలో వ్యాపారులు ప్రతి ఒక్క యజమాని తప్పనిసరిగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కోరారు.100 రోజుల కార్యాచరణలో భాగముగా మధిర పట్టణంలో వర్తక వ్యాపార సముదాయాలను సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించిన ఆయన ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణదారులకు నోటీసులను జారీ చేశారు. పట్టణములోని ప్రతి ఒక్క దుకాణం దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించబడుతుంది అని కమిషనర్ సంపత్ కుమార్ హెచ్చరించారు.

## ఇల్లందులో అమ్మ మాట అంగన్వాడి బాట




**ఇల్లందు, జూన్ 11 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ ఆర్ ఆర్ కాలనీ, 13వ వార్డు హమాలి బస్తి, ఒకటి, రెండు, మూడు అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రైవేటు బడి వద్దు సర్కారీ బడి ముద్దు అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రోహిణి, టీచర్స్ విజయ కుమారి,నాగమణి,మల్లికాంబ,సుజాత, ఆయాలు షాహినా, సుభద్ర, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలి : సిపిఎం

**ఇల్లందు, జూన్ 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జిలను 20 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు బస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై, చిన్న ఉద్యోగస్తులపై భారలు మోపడానికి చూస్తుందని ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులకు పాఠశాల కళాశాల ఫీజులే భారంగా మారిన ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బస్సు పాసుల చార్జీలను కూడా పెంచడం బాధాకరమని అన్నారు. విద్యార్థులకు ఉచిత బస్సులు పెట్టి విద్యనందించాల్సిన ప్రభుత్వం ఈ విధమైన చర్యల వలన విద్యార్థుల చదువులకు ఇబ్బందిగా మారుతుందని తక్షణమే ఈ చార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నె మోహన్ రావు, తాళ్లూరి పద్మ, వజ్జా సురేష్, రమ, ప్రయాణికులు పాల్గొన్నారు.




# బీసీలు రాజకీయ శక్తిగా ఎదిగి వాటాను సాధించాలి

### ఆల్ ఇండియా ఒబిసి జాక్ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి

**వరంగల్, జూన్ 11 (నిఘా న్యూస్):** తరతరాలుగా ఉత్పత్తి శ్రమలో కీలకపాత్ర పోషిస్తున్న బి.సి సమాజాన్ని రాజకీయ శక్తిగా మార్చడమే ఆల్ ఇండియా ఒబిసి జాక్ లక్ష్యమని ఎఐఒబిసి జాక్ జాతీయ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఒ భవన్ లో చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన బుధవారం జరిగిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ హితం కోసం నిత్యం శ్రమ చేస్తున్న బి.సి సమాజం నేడు బ్రతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, దేశం అభివృద్ధి చెందుతుంటే బి.సిలు మాత్రం ఆగమవుతున్నారని, బి.సి సమాజాన్ని కాపాడుకోవాలంటే బిసి సమాజాన్ని రాజకీయ శక్తిగా మార్చి చట్టసభల్లో వాటా సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి పోరాటంలో బిసిలు ముందుండి ఎన్నో త్యాగాలు చేస్తున్నప్పటికీ అధికారం, అభివృద్ధిలో మాత్రం అణచివేయబడుతున్నారని, బిసి ల ఆత్మగౌరవమే ఎజెండాగా ఉద్యమించాలని అన్నారు. పాలక వర్గ పార్టీలు అధికారం కోసం ఐక్య సంఘటనలుగా మారుతుంటే బి.సి సంఘాలు మాత్రం 100 సంఘాలుగా విడిపోయి పాలక వర్గాలకు పావులుగా మారారని, విడిపోయిన బి.సి సంఘాలను, కుల సంఘాలను ఐక్యం చేయడమే ఆల్ ఇండియా ఒబిసి జాక్ లక్ష్యమని ఆయన అన్నారు. హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన వరకు అన్ని పోరాటాల్లో బి.సి లు ఎన్నో త్యాగపూరిత పోరాటాలు చేశారని, త్యాగాలు బిసి లవి బోగాలు ఆధిపత్య వర్గాలవి అయ్యాయని మండిపడ్డారు. ఈ స్థితిని మార్చడంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై అన్ని బి.సి సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని అన్నారు. ఎఐఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆది నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తనతో పాటు ఎన్నుకోబడిన జిల్లా కమిటీతో సమన్వయంతో పని చేస్తానని అన్నారు. ఎఐఒబిసి హనుమకొండ జిల్లా కమిటి, హనుమకొండ జిల్లాలోని వివిధ కుల, ప్రజా సంఘాల నాయకుల సమక్షంలో జరిగిన ఎన్నికలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా తాడిశెట్టి క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వీరాస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి వెంకటాచారి, కోశాధికారిగా తాడూరి మోహన్, ఉపాధ్యక్షులుగా వల్లాల జగన్ గౌడ్, తాటికొండ సద్గుణ, రుద్రోజు నవీన్ కుమార్, రాచమల్ల శ్రీనివాస్, మహ్మద్



ఇస్మాయిల్, జాయింట్ సెక్రటరీలుగా సూరం నిరంజన్, జల్లెల కృష్ణమూర్తి, నలబోల రవికుమార్, నారాయణగిరి రాజు, ప్రధాన సలహాదారుగా పులి రజనీకాంత్, గౌరవ అధ్యక్షులుగా పులి శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా రాజు యాదవ్, మొయినోద్దీన్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి సమావేశానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, బి.సి పొలిటికల్ జాక్ నాయకులు మాదం రజనీకుమార్ యాదవ్, ఎఐఒబిసి జాక్ రాష్ట్ర నాయకులు కూనూరు రంజిత్ కుమార్ గౌడ్, బిఎల్ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు ఐతం నగేష్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కేడల ప్రసాద్, పూలే, అంబేద్కర్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లక్ష్మీనారాయణ, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, విశ్వ బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు పొడిశెట్టి విష్ణువర్ధన్, భారత్ బచావో నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, పండుగ వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు

## ముస్లిం డిక్లరేషన్ ను విస్మరించిన కాంగ్రెస్

### ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్




**మధిర, జూన్ 11(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో ముస్లింల జనాభా ప్రతిపాదికన మంత్రి పదవి ఇవ్వలేదని, ముస్లిం డిక్లరేషన్ విస్మరించిందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో లోపు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పును సవరించుకొని ముస్లింలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ముస్లిం ఐక్య సంఘం(ఎం ఏ ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ డిమాండ్ చేశారు.బుధవారం ముస్లిం ఐక్య సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన హామీల్లో ముస్లిం డిక్లరేషన్ ఏర్పాటు చేస్తామని,చెప్పి అమలు చేయలేదని ఆరోపించారు.13.5 శాతంగా ఉన్న ముస్లింలకు మంత్రివర్గంలో మంత్రిగా అవకాశం ఇవ్వకపోవడం, ముస్లింలను విస్మరించడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ముస్లింలను విస్మరిస్తే, రానున్న మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారానే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ సమావేశంలో షేక్ హుస్సేన్ సాహెబ్,షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, షేక్ గాలిబ్ పాషా, షేక్ హైదర్, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బీజేపీ అధ్యక్షుడిగా నంద గంగేష్ ఎన్నిక



**ఆలేరు, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆలేరు పట్టణ నూతన అధ్యక్షుడిగా నంద గంగేష్ ఎన్నికయ్యారు. పట్టణ కమిటీ సభ్యులు ఏలగల వెంకటేష్, సుంకరి సృజన్,ఎంపీ సభ్యులను శాలువాతో సన్మానించిన ప్రబారి,వడ్డెమాన్ నరేందర్ఎన్నిక పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నంద గంగేష్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడిగా పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని ముందుకు తీసుకెళ్తానని కార్యకర్తల సమావేశంలో అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ నాయకులు కమిటీ కారి కృష్ణ పట్టణ బిజెపి ఎన్నికల ఇన్చార్జి సుంకరికరి సృజన్, ప్రబారి వడ్డెమాన్ నరేందర్ బీజేవైఎం నాయకులు శంకర్ తదిథరులు సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

### బడి బాటలో పాల్గొన్న కార్పొరేటర్ పావని




**ముషీరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్,జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యాజమాన్యం బుధవారం ప్రో.జయ శంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గాంధీనగర్ డివిజన్ లోని పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా,చక్కటి ప్రమాణాలతో కూడిన జీవనాన్ని కొనసాగించడానికి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుకు మించి ఫీజుల వసూళ్లు తల్లిదండ్రులకు మోయలేనంత భారంగా మారిందని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పిల్లలకు మారుతున్న నూతన విద్యాబోధన పద్ధతులకు అనుగుణంగా నాణ్యమైన విద్యతో ఉత్తమ ఫలితాలను అందిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం భోధన,డిజిటల్ క్లాసులు, ఏ ఐ ద్వారా కంప్యూటర్ విద్య తరగతులు,ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు,స్కూల్ యూనిఫాం అందుస్తున్నాయని, పోషక విలువలతో కూడిన ఉచిత మధ్యాహ్న బోజన పథకం అమలవుతోందనీ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో వున్నారని.పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు అందరం ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవదాస్, టీచర్లు శోభారాణి, సునీత, ప్రవళిక,నాగరాజు, బీజేపీ నాయకులు విజయ లక్ష్మీ, ఆనంద్ రావు, నీరజ్, సూరజ్,మరియు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## నీటి సమస్యలపై జలమండలితో కార్పొరేటర్ సమావేశం



**ముషీరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్ లోని అనేక బస్తీల్లో ప్రజలు తీవ్రంగా ఎదుర్కుంటున్న మంచినీటి సరఫరా లో ప్రెషర్ సమస్యపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి తో కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ పావనీ సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ గత కొంత కాలంగా డివిజన్ వ్యాప్తంగా ప్రజలకు మంచినీటి సమస్య తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందనీ ఎం, డి కోరారు.పలు మార్లు మంచినీటి లో ప్రెషర్ సమస్య పై జలమండలి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరం అన్నారు.ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు డా కె.లక్ష్మణ్ ఎం,డి అశోక్ రెడ్డితో సమస్య పై చర్చించారని గుర్తు చేశారు.కావున తక్షణమే హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మంచినీటి సరఫరా లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని అన్నారు.లేనిచో డివిజన్ ప్రజలతో కలిసి జలమండలి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ బస్తి వాసులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పై అవగాహన సదస్సు

### పల్నాడు సర్కిల్ సూపరింటెండెంట్ డా. పత్తిపాటి విజయకుమార్



**బెల్లంకొండ, జూన్ 11 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ పీఎం ఎస్ జి పై ప్రజలకు పల్నాడు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ డాక్టర్ పత్తిపాటి విజయకుమార్ అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని నందిరాజుపాలెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు గ్రామ ప్రజలకు సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఈఈ నూతనలపాటి సింగరయ్య పిడుగురాళ్ల డివై ఈ ఈ బయ్యానా నాగ సురేష్ బాబుతో కలిసి సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఇంటిపై ఒక కిలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అనువైన ప్యానెల్ ను అమర్చుకునందుకు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందవచ్చునని ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పాదనకు 30 వేలు రెండు ఏ కిలోవాట్లకు 60 వేలు మూడు కిలోవాట్లకు 78 వేలు సబ్సిడీ కింద ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రజలకు వివరించారు. ఈ విధానం వలన విద్యుత్ బిల్లులో 75 శాతం తగ్గుదల ఉంటుందని తెలిపారు.అనంతరం ఈ పథకాలపై అవగాహన సత్ఫలితాలు బ్యాంకు రుణాలు వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ప్రజలతో చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏఈ దార పవన్ కుమార్ ఎల్ఐలు మొర్ర మోహన్ రావు రవి కే శ్రీనివాసరావు గ్రామ పెద్దలు మారెళ్ళశివారెడ్డి నామాల దుర్గారావు బ్రాహ్మణపల్లి హుస్సేన్ మందలనేని వెంకట్రావు బోదాటి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్, జూన్ 11(నిఘా న్యూస్):** ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. పల్లాను పరామర్శించిన వారిలో ఏనుగుల రాకేష్‌రెడ్డి, తాళ్లూరి జీవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీలు ఇంటూరి శేఖర్, వరప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సామేలుపై అబద్ధపు ప్రచారాలను ఆపండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు శీలం స్వామి



**వలిగొండ, జూన్ 11 (నిఘా న్యూస్):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పైన జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ నుండి అధ్యక్షులు శీలం స్వామి తీవ్రంగా ఖండించారు. మందుల సామేల్ కష్టజీవి. పేద దళిత కుటుంబం, అనేక అవస్థలను ఎదుర్కొని రాజకీయంగా నిలదొక్కుకున్నారు. మందుల సామేల్ ది తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర. నాకు తెలిసిన మందుల సామేలు ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తారు. అవినీతికి ఆమడ దూరం నిలుస్తారు. వారి ఆలోచన అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆకాంక్షిస్తారు. జోరుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో అహర్నిశలు తన సొంత ఖర్చులతో ఉద్యమంలో ముందు నిలిచారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు విశ్రమించేది లేదని తన వాగ్దాటితో నిరంతరం ప్రజల మధ్యన మసిలినారు. ఒక్క తుంగతుర్తి నియోజకవర్గమేనా, నల్లగొండ జిల్లా, అంతెందుకు రాష్ట్ర వ్యాప్తంగా తనకున్న పరిచయాలను తెలంగాణ ఉద్యమంలో నిలపడానికి నిరంతరం కృషి చేసిన మంచి మనిషి మందుల సామేల్ నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర సాధన ఫలాలు ప్రజలకు దక్కాలని నినదించిన గొప్ప పోరాటపు నినాదం మందుల సామేల్. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే ఇలాంటి నిజాయితీపరులైన ఎమ్మెల్యే పైన అనుమానిత వ్యక్తులు, అనుమతి లేకుండా, దొంగ చాటుగా వీడియోలు తీసి వీడియోలను సోషల్ మీడియాలో పెట్టి అభాసుపాలు చేయడం అమానుషమైన చర్య. వారిపైన ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి యజ్ఞం



**కరీంనగర్, జూన్ 11 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం పురోహితులు శంకర్ ఆర్యన్ చే యజ్ఞ యాగాది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజమౌళి-ప్రణీత రాణి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను, కాపాడడమే లక్ష్యంగా ప్రతి పౌర్ణమికి పాఠశాలలో యజ్ఞ, యాగ, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నట్టు వారు తెలిపారు.

## బిఆర్కె భవన్ కు తరలిన జల్పల్లి బిఆర్ఎస్ నేతలు



**మహేశ్వరం, జూన్ 11(నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరైన సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా రెడ్డి పిలుపు మేరకు జల్పల్లి మున్సిపాలిటీ నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు, కెసిఆర్ కి సంఘీభావం తెలియజేయడానికి బి.ఆర్.కె భవన్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 40 లక్షల ఎకరాల భూమి సస్యశ్యామలమై, తెలంగాణ సుభిక్షంగా మారిందన్నారు. ఇది కేసీఆర్ చిత్తశుద్ధి, దీర్ఘదృష్టి, ప్రజలపట్ల ప్రేమ ఫలితం. ఈ ప్రాజెక్టును, కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత విచారణలకు పూనుకుంటోందన్నారు. ఈ కుట్రను తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నటికీ సహించరన్నారు. కేసీఆర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఆయన తెలంగాణ గుండె చప్పుడు. ఆయన తెలంగాణ రైతుల స్వప్నం. ఎటువంటి కాంగ్రెస్ కమిషన్, విచారణలు కేసీఆర్ ప్రతిష్టను, గౌరవాన్ని ఏమాత్రం తగ్గించలేవన్నారు. మాజి సీఎం కేసీఆర్ రాజకీయ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొంటారన్నారు.

## బెల్లంకొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా సునీత



**బెల్లంకొండ, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2025 బదిలీలలో 2024 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత గర్నెపూడి సునీత ప్రభుత్వ జూనియర్ కళాశాల బెల్లంకొండ నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు. గర్నెపూడి సునీత 1998వ సంవత్సరంలో జూనియర్ లెక్చరర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మూడు సంవత్సరాల పాటుఎన్ సి సి కేర్ టేకర్ గా భాద్యతలు నిర్వహించి, అనంతరం పది సంవత్సరాలపాటు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్లో వివిధ హోదాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సేవలందించారు. అనంతరం 2018వ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గుంటూరు నందు ప్రిన్సిపల్ గా పదోన్నతి పొందిన నాటి నుండి విద్యార్థులకు విట్ అమరావతి, నల్సార్ వంటి జాతీయ సంస్థల్లో సీటు సంపాదించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం 2023-2024 విద్యా సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్ఐఓ గా బాధ్యతలు చేపట్టి ఇంటర్మీడియట్ పరీక్షలను, స్పాట్ వ్యాల్యూయేషన్ ను విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బెల్లంకొండ కు ప్రిన్సిపాల్ గా విచ్చేసిన గర్నెపూడి సునీతను అధ్యాపక అధ్యాపక సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.

## చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి




**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 11(నిఘా న్యూస్):** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం డయల్ 100 ద్వారా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బలిజగూడ గ్రామం, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ ప్రాంతం ఏఎల్ నగర్ వెంచర్ లో సుమారు 40 - 45 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి తాడుతో చెట్టుకు ఉరి వేసుకున్నాడని సమాచారం రాగానే ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు విచారించగా రంగారెడ్డి జిల్లా, వనస్థలిపురంలో నివాసం ఉండే మనోహర్ రెడ్డి(41), వృత్తి బిజినెస్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా...

# కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు



**జీవోఎంఎస్ నెంబర్ వన్ ఖచ్చితంగా అమలు చేయండి**

**బడ్జెట్ స్కూళ్లను అణగదొక్కుతున్న విద్యాశాఖ**

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి**

**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** కార్పొరేట్ స్కూళ్లు బడ్జెట్ స్కూళ్లను అణగ తొక్కుతున్నారు. అధికారులను అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పుడు తున్నారని రాష్ట్ర ట్రస్మా నేతలు నల్ల బాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి తీవ్రంగా విమర్శించారు. బుదవారం ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జివో ఎంఎస్ నంబర్-1 నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు కార్పొరేట్ స్కూళ్లకు ఊడిగం చేస్తున్నారని మడ్డిపడ్డారు. చిన్న స్కూళ్ల పక్కన కార్పొరేటర్ స్కూళ్లను ఏర్పాటు చేసే విధంగా అధికారులు కార్పోరేట్ వ్యవస్థ ప్రోత్సహిస్తున్నారని త్వద్వార చిన్న స్కూళ్లు తుడిచి పెట్టుకు పోయే ప్రమాదంలో ఉన్నాయన్నారు. కార్పొరేట్ స్కూళ్ల ఏర్పాటుకు ఏలాంటి వెరిఫికేషన్ లేకుండానే అనుమతులను జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి విషయంపై ముందస్తుగానే ఎంఈవోకు, డీఈవోకు పలు మార్లు పిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. అందుకు ఉప్పల్ విజయపురి కాలని బబుల్జ్ స్కూల్ ఉదహారణ అన్నారు. ఒ పక్క ఫిర్యాదులు స్వీకరిస్తూనే మరో పక్క చకా చకా అనుమతులను జారీ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. మేము కార్పొరేట్ స్కూళ్ల ఏర్పాటుకు వ్యతిరేకం కాదు కాని మమ్ములను కూడా బతకనివ్వాలని కోరుతున్నాం. చట్టంలో ఉన్న లోసుగుల ఆధారంగా అధికారులు నిబందనలకు తిలోదకాలు ఇచ్చి అనుమతులను జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. చట్టం అందరికి ఒకే విధంగా వర్తించాలి కాని ఉన్నోడికి ఒక విధంగా లేనోడికి మరొక విధంగా వ్యవహారించడం బాదాకలిగే అంశం అన్నారు. ప్రశ్నిస్తే అధికారులు కక్ష్య కట్టుకుని నిబందనల పేరిట వేధింపులకు గురి చేస్తుండటం ఇదెక్కడి న్యాయం. బడ్జెట్ స్కూల్స్ యాజమానులు ఏం పాపం చేసాయి. విద్యా వ్యవస్థ ఎక్కడికి పోతుంది. దయ చేసి ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చిన్న స్కూళ్లపై దయ చూపాలని వేడుకుంటున్నాం. ఇప్పటికైన అధికారులు మేల్కొని కార్పొరేట్ స్కూల్స్ పై యాక్షన్ తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారానే అనుమతుల ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెట్లు బాణాల విజయేందర్, జహాంగీర్, చందన శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించిన ఉపాసన

**హైదరాబాద్ జూన్ 11 (నిఘా న్యూస్)** హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఫ్యూజీఫిల్మ్ ఇండియా తాజాగా 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే సీఎస్ఆర్ ప్రచారం అపోలో ఫౌండేషన్ మద్దతుతో అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ విభాగం వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసనా కామినేని కొణిదెల చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండీ కోజి వాడా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, దాన్ని త్వరగా గుర్తించాల్సిన అవసరంపై ఈ ప్రచారం ప్రధానంగా దృష్టి సారిస్తుందన్నారు. ఈ ప్రచారం దేశంలోని 24 నగరాల్లో 1.5 లక్షల మంది మహిళలను చేరుకుంటుందని తెలిపారు. ఈ ప్రచారం ఆరోగ్యంపై అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించడంలో ఫ్యూజిఫిల్మ్ ఇండియా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.




# మైనారిటీలకు ఉచితంగా కుట్టుమిషన్లు




**మల్లాపూర్ జూన్ 11 (నిఘా న్యూస్):** గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్లను పంపిణి చేయడం జరిగింది, ఈ సందర్భంగా మహిళా మైనారిటీ సోదరీమణులు తమకు అండగా నిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపట్టిన పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు.

# రైతులకు అండగా కూటమి సర్కార్

**ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత**

**అనకాపల్లి,జూన్11(నిఘా న్యూస్):** రైతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు.






## కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు అందజేసిన ఎమ్మెల్యే

**మూటకొండూరు, జూన్ 11(నిఘా న్యూస్):** మోటకొండూరు మండలం మండలంలోని 79 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు 265 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగునికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు తాసిల్దార్ ఎంపీడీవో, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో కేంద్ర మంత్రి బండి విస్తృత పర్యటన



**తిరుపతి, జూన్ 11 (నిఘా న్యూస్):** రేణిగుంట విమానాశ్రయంలో తిరుపతి పర్యటన విచ్చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం తిరుపతిలో జరిగిన 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన, సేవ సంబంధించి ప్రదర్శన, మీడియా సమావేశం, పర్యా వరణ పరిరక్షణ భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి గుత్తి వారి పల్లి గ్రామం నందు అమ్మ పేరుతో చెట్టు నాటడం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేలగారం సుబ్రహ్మణ్యం అమర్నాథ్ గోపాల్ చందు సిద్దు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు : కాలేరు



**అంబర్‌పేట, జూన్ 11(నిఘా న్యూస్):** కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బుధవారం బిఆర్ కే భవన్‌కు వచ్చిన బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు అంబర్ పేట డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశాల మేరకు డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్‌కే భవన్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం జల కలతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ దని కాంగ్రెస్,బిజెపి పార్టీలు కుమ్మక్కై కేసీఆర్ ను బద్నాం చేసేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల నూతన తహసిల్దార్ గా శ్రీనివాసులు



**కొలిమిగుండ్ల, జూన్ 11 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల నూతన తహసిల్దార్ గా శ్రీనివాసులు బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న శ్రీనివాసులుకు రెవెన్యూ సిబ్బంది పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నూతన తహసిల్దార్ శ్రీనివాసులును భాస్కర్ రెడ్డి, నాగరాజు, ఆర్ఐ వరలక్ష్మి, వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి, మోహన్, రామసుబ్బయ్య, ప్రభాకర్ కలిసి బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి రైతులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ నోటీసులకు సమాధానం చెప్పేందుకు బీఆర్కే భవన్ కు వెళ్తున్న సందర్భంగా కేసీఆర్‌కి మద్దతుగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ కు బయలు దేరిన నేతలు.


– పీర్జాదిగూడ, జూన్ 11 (నిఘా న్యూస్):



## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన కేసీఆర్

**జనగామ, జూన్ 11 (నిఘా న్యూస్):** ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం గాయపడి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శించారు. ప్రస్తుతం ఎలా ఉందన్న వివరాలు తెలుసుకున్నారు కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి మాజీ సీఎం వైద్యులతో మాట్లాడి పల్లాకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు త్వరగా కోలుకొని జన జీవనంలోకి రావాలని కేసిఆర్ ఆకాంక్షించారు. ఆయన వెంట తన్నీరు హరీష్ రావు మైనంపల్లి శ్రీనివాస్ బోయిన్పల్లి వినోద్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## మాన్‌సూన్ రెగట్టాలో రవి కుమార్ అద్భుత ప్రదర్శన



**హైదరాబాద్ జూన్ 11 (నిఘా న్యూస్):** హుస్సేన్ సాగర్ మాన్‌సూన్ రెగట్టాలో బుధవారం రేసులో లోకల్ సెయిలర్ బన్నేవోలు రవి కుమార్ అండర్ 15 ఆప్టిమిస్ట్ ఫ్లీట్‌లో సత్తా చాటుతున్నాడు. అండర్ 15 విభాగం బాలికల్లో శ్రేయ కృష్ణ(తమిళనాడు) ఒక రేసులో 9వ స్థానానికి పడిపోయినప్పటికీ పుంజుకుని చివరి రేసులో గెలిచి గణనీయమైన తేడాతో అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో ఉంది. అబ్బాయిల్లో తెలంగాణ కుర్రాడు రిజ్వాన్ మొహమ్మద్ స్వర్ణం దిశగా దూసుకెళ్తున్నాడు. అండర్ 19, 40 క్లాస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకు చెందిన తనుజ-శ్రావణ్, దీక్షిత-గణేష్ జంటలు తొలి రెండు స్థానాల్లో నిలిచి స్వర్ణ, రజత పతకాలు దాదాపుగా ఖాయం చేసుకున్నారు. సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్‌కు చెందిన ఇషి గుప్తా, తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్‌కు చెందిన సాక్షి మండల్ ఉన్నారు.

## పని కోసం వెళ్లిన తల్లి కూతురు అదృశ్యం

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు**

**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** పని కోసం వెళ్లిన ఓ గృహిణి కూతురుతో సహా సహా అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రామంతపూర్ వాసవి నగర్‌లో నివసించే షేక్ బాబు ఇండియన్ ఆయిల్ కంపెనీలో డెలివరీ గా పనిచేస్తారు. కూలి పనులు చేసే భార్య మహమ్మద్ మున్ని (28)ఈనెల 7వ తేదీ ఉదయం తన రెండవ కూతురు అళిని(5) తీసుకొని ఉప్పల్‌కు పని కోసమని వెళ్ళింది. మున్ని సాయంత్రం అయిన కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భర్త వారి బందువులు, వెంటనే చుట్టు పక్కల తెలిసిన బంధువులు, స్నేహితుల ఇంట్లో వెతికిన మున్ని జాడ తెలియలేదు. ఆమె ఫోన్ నెంబర్ 9908825149కు ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు. అయితే మున్ని గతంలో కూడా చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళి పోయిందని, మరల కొన్ని రోజుల తరువాత ఇంటికి వచ్చిందని ఈసారి మాత్రం తిరిగి రాలేదని భర్త బుధవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దరఖాస్తులకే పరిమితమైన రాజీవ్ యువ వికాసం

- రాష్ట్రంలో 16 లక్షల 25వేల మంది దరఖాస్తు
- 50వేల నుండి ఐదు లక్షల వరకు రుణాలు ఇస్తామని ప్రకటన
- వెంటనే రుణాలు అందజేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్




**శామీర్‌పేట, జూన్ 11 (నిఘా న్యూస్):** దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికై రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రూ.50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని ఆరు వేల కోట్ల రూపాయలను కేటాయించింద న్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షల 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివ కుమార్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన కేసీఆర్

- విచారణ పేరుతో వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు క్షమించరు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, జూన్ 11 (నిఘా న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్కె భవన్ వద్ద విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలిపేందుకు కూకట్పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ నియోజకవర్గ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు, పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నేడు సుభిక్షంగా పంటలు పండిస్తున్నారు. అంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమని ప్రజలకు ఉపయోగపడే పని చేయడం కేసీఆర్ చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న నినాదంతో కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు దీటుగా సమాధానం కెసిఆర్ ఇస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగెత్తిపోయారని పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లలోనే అగ్రగామి రాష్ట్రంగా అన్ని విభాగాల్లోనూ జాతీయస్థాయిలో పురస్కారాలు తెచ్చే విధంగా కేసీఆర్ తీర్చిదిద్దితే నేడు కాంగ్రెస్ పార్టీ ఆ వైభవాన్ని అంతా అణగ దొక్కడమే కాకుండా ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ కెసిఆర్ ను ఇబ్బంది పెడుతుందని దీనికి తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోర, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష, బాబురావు, సబియాగౌ సుద్దిన్, మహేశ్వరి, శ్రీహరి మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మురికివాడల్లో గౌరవ గృహాలను నిర్మిద్దాం




- ప్రభుత్వ భూముల్లోని స్లమ్స్‌ను గుర్తించి నివేదికలు సమర్పించాలి
- మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వ భూములలో ఉంటున్న నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు గాను ప్రభుత్వ భూములలో స్లమ్స్ ను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న మురికి వాడలలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వాటిని తిరిగి నిర్మించేందుకు గాను స్థలాలను గుర్తించేందుకు తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి నివేదిక సమర్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శిథిలావస్థలో, ఇరుకుగా ఉన్న ఇళ్లను పునరాభివృద్ధి చేసేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటిలలో వార్డులలో ఉన్న స్లమ్ ఏరియాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములలో మురికివాడలలో ఉన్న ఇళ్లను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆ కుటుంబాల సమ్మతితో నివేదికలు తయారు చేసి ఈ నెల 13వ తేదిలోగా నివేదికలు అందించాలని తెలిపారు. సర్వేలో ప్రజలను ఒప్పించడంలో స్థానిక నాయకులను భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని మురికి వాడల నివాసితులకు అన్ని సౌకర్యాలతో పాటు గౌరవ ప్రదమైన గృహాలను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఎగ్ బిర్యానీ

**ప్రారంభించిన బాలల హక్కుల రక్షణ కమిషనర్ సీత**



**అంబర్‌పేట, జూన్ 11(నిఘా న్యూస్):** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రస్తుతం అందిస్తున్న ఆహార పదార్థాలను మరింత రుచిక రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యానీ పథకం బుధవారం ప్రారంభమైంది. ఈ మేరకు బాలల హక్కుల రక్షణ కమిషనర్ సీతా రెడ్డి నల్లకుంట డివిజన్ లోని రత్నానగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, మెనూ గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. వారానికి ఒకటి రెండు సార్లయినా పిల్లలకు రుచి కోసం ఎగ్ బిర్యానీ పెట్టాలన్న మెనూ ఈ రోజు నుండి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో అమల్లోకి వచ్చింది. ఇవాల్టి నుంచి ఆయా కేంద్రాల్లోనే ఎగ్ బిర్యానీ వండనున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బస్తీలో నిర్వహించిన 'అమ్మమాట.. అంగన్వాడీ బాటను సీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు కేపీ మురళీ కృష్ణ,రత్నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిషోర్, ఎంబి మహేందర్, ధనరాజ్ యాదవ్,నాని, లింగం, నందు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల క్రితం నిర్మించిన బస్ స్టాండ్

**ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక పోవడం దురదృష్టకరం**



**నారాయణపేట, జూన్ 11 (నిఘా న్యూస్):** ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక ఉట్కూరులో నారాయణపేట నుండి మక్తల్ వెళ్లే రోడ్డుకు ఇరువైపున చెక్ పోస్ట్ దగ్గర గత 12 సంవత్సరాల కిందట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడుఈ బస్టాండ్ నిర్మించడం జరిగింది. బి ఆర్ ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నది ఈ బస్టాండ్ పై చొరవ చూపలేదు బస్టాండ్ ప్రారంభం కాకముందే కిటికీలు ధ్వంసం అయ్యాయి. ఇప్పటికన్నా ప్రభుత్వము చొరవ చూపి ఈ బస్టాండ్ ను మరమ్మతు చేసి ప్రయాణికులకు తగు సౌకర్యాలు కల్పించి నిలువు నీడ ఉండేటట్లు చూడాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు వర్షాకాలం వస్తున్న సందర్భంగా త్వరలో మరమ్మత్తులు చేసి సౌకర్యం కలిగించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.


## అప్పుల భారంతో రైతు ఆత్మహత్య



**వెల్దుర్తి జూన్ 11 (నిఘా న్యూస్):** అప్పుల బాధతో పేద రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎలుక పల్లిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మంద స్వామి (41) తనకున్న ఒక ఎకరం వ్యవసాయంతో పాటు కూలి పని చేసుకుంటూ జీవనం గడిపేవాడు. గత కొంతకాలంగా వ్యవసాయం అనుకూలించక పోవడంతో అప్పులు చేసి కుటుంబ భారాన్ని మోసాడు తీరా అప్పులు భారంగా మారడంతో మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుండి బయలుదేరి గ్రామ శివారులోని ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఇతనికి భార్య, ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## కాళేశ్వరం కూలింది.. అప్పు మాత్రం మిగిలింది

**నిజాయితీని నిరూపించుకునేందుకు కమిషన్ ముందు హాజరు కావాల్సిందే : ప్రొ.కోదండరామ్**




**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రజా సొమ్ము ఖర్చు చేసిన సందర్భంలో కమిషన్ ముందు హాజరుకావడం అనివార్యమని, లక్షల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ ఎదుర్కొనడాన్ని తప్పుగా భావించకూడదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. కేవలం కేసీఆర్ విచారణకు హాజరైనందుకే కొందరు రాద్ధాంతం చేయడం సమంజసం కాదని ఆయన విమర్శించారు. బుధవారం నాంపల్లిలోని టి.జె.ఎస్ రాష్ట్ర కార్యాలయంలో జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సభకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయి అప్పు మాత్రం మిగిలింది అని అన్నారు. కమిషన్ ముందు హాజరై నిజాలు చెప్పడం కేసీఆర్ బాధ్యత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యలను వింటోందని, గత ప్రభుత్వంలో అలాంటి అవకాశం కూడా రాలేదని వ్యాఖ్యానించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని సమస్యల పరిష్కారానికి నగర కమిటీ శ్రేణులు కృషి చేశారు. రానున్న రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జన సమితి మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ప్లీనరీ సమావేశానికి ముందుగా గోషామహల్‌లో కోదండ రామ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఆచార్య జయశంకర్‌కు పూలమాల వేసి నివాళులర్పించి, అమరవీరులను స్మరిస్తూ కళాకారుల ఆటపాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు.

ఈ సభలో పార్టీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్ రావు, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, పల్లె వినయ్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా జన సమితి అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి పుష్పలత గౌడ్, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, ముజాయుద్దీన్, నగర నాయకులు అఫ్జల్, ఇస్మాయిల్, రవికాంత్, ఎం.లక్ష్మణ్, జైపాల్ రెడ్డి, జహీర్, జహురుద్దీన్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, కాకునూరి సుధాకర్, గోవింద్, సురేష్, రమేష్, మాణిక్యం, శివలక్ష్మి, ఇంద్రాణి, రాజు, సుమంత్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com